సాక్షి రంగారెడ్డి

సోమవారం । 1 । మే । 2023



అప్పు తీర్చనన్నందుకు..

అదృశ్యమైన వ్యక్తి శవమయ్యాడు. ఫోన్ ఆధారంగా పోలీసులు కేసును ఛేదించారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. 8లో▸



మోదీని గద్దె దింపుదాం

మోదీ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య పిలుపునిచ్చారు. 8లో▸

నేటి నుంచి సాలార్‌జంగ్ మ్యూజియం సమయం పెంపు

చార్మినార్: సందర్శకుల సౌకర్యార్థం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సాలార్‌జంగ్ మ్యూజియంలో ప్రతి రోజు సందర్శకుల సమయాన్ని రెండు గంటల పాటు పెంచినట్లు మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ ఎ.నాగేందర్ రెడ్డి వెల్లడించారు. మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సాయంత్రం 7 గంటల వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు.

న్యూస్‌రీల్

ఉత్సాహంగా శారీరన్



శంకర్‌పల్లి: వ్యాయామంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కృష్ణప్రియ, హైదరాబాద్ రన్నర్స్ ప్రతినిధి కిరణ్మయి, సామాజిక కార్యకర్త వాణి పేర్కొన్నారు. మండలంలోని మోకిల గ్రామంలో ఆదివారం మహిళలతో శారీరన్ కార్యక్రమం చేపట్టారు. 3.5 కే, 5కే రన్, వాకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా యోగా, రన్నింగ్, వాకింగ్‌లను అలవాటు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మోకిలలోని విల్లాలు, అపార్ట్‌మెంట్లలో ఉండే మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

'ఆటిజం'పై అవగాహన సదస్సు



సదస్సును ప్రారంభిస్తున్న అపోలో వైద్యులు

బంజారాహిల్స్: ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్‌తో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రుల కోసం ఆదివారం అపోలో ఆస్పత్రిలో వైద్య బృందం ఆధ్వర్యంలో అవగాహన శిబిరం నిర్వహించారు. ఆటిజం (బుద్ధిమాంద్యం)తో బాధపడే చిన్నారులు ఎదుర్కొనే సమస్యలను, వారికి అందించాల్సిన చికిత్సలను గురించి వైద్యులు వివరించారు. అవసరమైన చిట్కాలను , మార్గదర్శకాలను అందించారు. కార్యక్రమంలో డా. ఎ.జగదీష్, పి.షర్మిల, భానుదీప్, కృష్ణ సాహితి, మనీషా తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌సీయూలో 'క్లీనింగ్ వాక్'



క్లీనింగ్ వాక్‌లో పాల్గొన్న ఏబీవీపీ, ఎస్‌ఎఫ్‌డీ విభాగాల ప్రతినిధులు

రాయదుర్గం: నిత్యం కంప్యూటర్లు.. పుస్తకాలతో కుస్తీలు పట్టే విద్యార్థులు చెత్తా చెదారం, వ్యర్థాల తొలగింపునకు నడుం కట్టారు. 'హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్'ను 'క్లీన్ అండ్ గ్రీన్' క్యాంపస్‌గా మార్చడంలో తమ వంతూ పాత్ర నిర్వహిస్తామని స్పష్టం చేశారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) విభాగం స్టూడెంట్స్ ఫర్ డెవలప్‌మెంట్ (ఎస్‌ఎఫ్‌డీ) ఆధ్వర్యంలో 'క్లీనింగ్ వాక్' కార్యక్రమాన్ని సౌత్ షాపింగ్ క్యాంపస్ పరిసరాల్లో నిర్వహించారు. సౌత్ షాపింగ్ కాంప్లెక్స్ నుంచి లేడీస్ హాస్టల్-9 వరకు రోడ్ల వెంబడి క్లీనింగ్ వాక్ నిర్వహించి వ్యర్థాలను తొలగించారు. కార్యక్రమంలో ఏబీవీపీ హెచ్‌సీయూ విభాగం అధ్యక్షుడు అక్షయ్ అగర్వాల్, కార్యదర్శి ఆకాశ్‌భాటీ, ఎస్‌ఎఫ్‌డీ కన్వీనర్ ధ్రుభ, కో కన్వీనర్ బిప్లవ్, ఏబీవీపీ మాజీ అధ్యక్షురాలు నమ్రతాసింగ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

విక్రయానికి రాజీవ్ స్వగృహ టవర్లు

ఈ నెల 15 వరకు దరఖాస్తుకు అవకాశం

సాక్షి, సిటీబ్యూరో: రాజీవ్‌స్వగృహ టవర్ల విక్రయానికి హెచ్‌ఎండీఏ చర్యలు చేపట్టింది. పోచారం వద్ద అసంపూర్తిగా ఉన్న రెండు ఏడంతస్తుల టవర్లలో మొత్తం 142 ఫ్లాట్‌లున్నాయి. వీటిని టవర్ల వారీగా విక్రయించనున్నట్లు హెచ్‌ఎండీఏ అధికారులు తెలిపారు. ఈ టవర్ల కొనుగోలుపై ఆసక్తి ఉన్న వ్యాపారులు, బిల్డర్లు, డెవలపర్లు ఈ నెల 15 వరకు హిమాయత్‌నగర్, ఉర్దూ గల్లీలోని రాజీవ్ స్వగృహ కార్యాలయంలో టోకెన్ అడ్వాన్స్‌గా రూ.10 లక్షల డీడీలతో పాటు దరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు. డీడీలను మెట్రోపాలిటన్ కమిషనర్, హెచ్‌ఎండీఏ పేరిట తీయాలి. బి-03 టవర్‌లో 88 ఫ్లాట్‌లు, బి-04 టవర్‌లో 54 ఫ్లాట్‌లు ఉన్నాయి. ఒక్కో ఫ్లాట్ 1125 చదరపు అడుగుల నుంచి 1261 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉన్నాయి. ఫ్లాట్‌లన్నీ మూడు పడక గదులు కలిగినవే. బి-03లోని మొత్తం ఫ్లాట్‌ల విస్తీర్ణం లక్షా 614 చదరపు గజాలు కాగా, బి-04 టవర్‌లో 60,180 చదరపు గజాల చొప్పున రెండు టవర్లలో కలిపి 1,60,794 చదరపు గజాల విస్తీర్ణం ఉన్నట్లు పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.1350 చొప్పున ధర నిర్ణయించారు. మొత్తం టవర్ల ధరలో 25 శాతం వరకు అందిన తర్వాత మాత్రమే కేటాయింపు నిర్ధారణ అందజేస్తారు. లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నారు. లాటరీ పూర్తయిన వెంటనే 15 రోజుల్లోగా టవర్ ధరలో 25 శాతం అందజేయాల్సి ఉంటుంది. మిగతా మొత్తాన్ని 120 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు.

సర్కారు బడికి ఊతం



పథకానికి ఎంపికైన ఇంజాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల

- పీఎంశ్రీ పథకానికి కేంద్రం శ్రీకారం
- జిల్లా నుంచి 27 పాఠశాలల ఎంపిక
- వరుసగా ఐదేళ్ల పాటు నిధుల కేటాయింపు
- మౌలిక వసతులు.. మారనున్న రూపురేఖలు
- మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

తుర్కయంజాల్: సర్కారు బడుల రూపురేఖలు మార్చేందుకు కేంద్రం నడుం బిగించింది. జాతీయ విద్యావిధానం అమలు ప్రక్రియలో భాగంగా పీఎం శ్రీ ప్రధాన్‌మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకానికి 2022లో ప్రధాని మోదీ శ్రీకారం చుట్టింది. 2022 నుంచి 2027 వరకు ఐదేళ్ల పాటు ఇది వర్తిస్తుంది. దేశంలోని 14,500 పాఠశాలలను ఎంపిక చేయగా మన జిల్లానుంచి 27 స్కూళ్లు ఉన్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ. 27,360 కోట్లు కాగా కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం వాటా భరించాల్సి ఉంది. ఈ పథకానికి ఎంపికైన పాఠశాలలు బలోపేతం కావడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందనుంది.

అన్ని విధాలా అభివృద్ధి

ఈ పథకంలో భాగంగా ఎంపికైన ప్రతి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయనున్నారు. వరుసగా ఐదేళ్లపాటు నిధులను కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. సొంత భవనాల నిర్మాణం, స్వచ్ఛ మరుగుదొడ్లు, డిజిటల్ గ్రంథాలయాలు, సోలార్ విద్యుత్ పరికరాల ఏర్పాటు, పాఠశాల ఆవరణలోనే కూరగాయల తోటల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడం, శుద్ధ జలాలు అందించడం, ఐసీటీ ల్యాబ్ ఏర్పాటు, విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సాహం అందించడం, నాణ్యమైన విద్య కోసం ఇంటర్నెట్ సదుపాయం, ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ, వృత్తి విద్య కోర్సులను పాఠశాల విద్య నుండే ప్రవేశ పెట్టడం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించనున్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని ఇంజాపూర్ ప్రాథమిక పాఠశాల పీఎంశ్రీ ప్రధాన్‌మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకానికి ఎంపికైంది. ఈ పాఠశాలకు ఏటా రూ.40 లక్షల నిధులను వరుసగా ఐదేళ్ల పాటు కేటాయించనున్నారు. దీన్ని పూర్తిగా మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దనున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాల పేరు	ప్రాంతం
కేజీబీవీ	చౌదరిగూడ
ఎంపీపీఎస్	హైదర్‌షాకోట్
ఎంపీపీఎస్	ఇంజాపూర్
ఎంపీపీఎస్	మణికొండ
ఎంపీ యూపీఎస్	ఉప్పరిగూడ
టీసీఎంస్ అండ్ జూనియర్ కాలేజ్	చేవేళ్ల
టీసీఎంఎస్	నేదునూరు
టీసీఎంఎస్	శంషాబాద్
టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్	చిలుకూరు
టీసీఎంఎస్	షాబాద్
జెడ్పీహెచ్‌ఎస్	ఆరుట్ల
జెడ్పీహెచ్‌ఎస్	బడంగ్‌పేట్
జెడ్పీహెచ్‌ఎస్	చించోడ్
జెడ్పీహెచ్‌ఎస్	ఇర్విన్
జెడ్పీహెచ్‌ఎస్	జన్వాడ
జెడ్పీహెచ్‌ఎస్ (బాయ్స్)	కడ్తాల్
జెడ్పీహెచ్‌ఎస్	కొందుర్గు
జెడ్పీహెచ్‌ఎస్	కొత్తపేట
జెడ్పీహెచ్‌ఎస్	కొత్తూరు
జెడ్పీహెచ్‌ఎస్	మహేశ్వరం
జెడ్పీహెచ్‌ఎస్	నందిగామ
జెడ్పీహెచ్‌ఎస్	నంది వనపర్తి
జెడ్పీహెచ్‌ఎస్	నార్సింగి
జెడ్పీహెచ్‌ఎస్	రావిర్యాల
జెడ్పీహెచ్‌ఎస్	శివరాంపల్లి
జెడ్పీహెచ్‌ఎస్	తారామతి పేట
జెడ్పీహెచ్‌ఎస్	వెలిజాల

విద్యార్థుల ఉన్నతికి దోహదం



ఏ పథకమైనా సక్రమంగా అమలు కావాలంటే ప్రజల భాగస్వామ్యం ప్రధానం. అధికారుల పర్యవేక్షణ, ఉపాధ్యాయుల వృత్తి నిబద్ధత ఎంతైనా అవసరం. ప్రభుత్వ బడిపిల్లలకు ఇలాంటి సదుపాయాలు కల్పిస్తే వారు ఉన్నతంగా ఎదగడానికి అవకాశం ఉంటుంది.

– బొడ్డు రవి, తపస్ రాష్ట్ర ప్రశిక్షణ సహ ప్రముఖ్



షాబాద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శులు (ఫైల్)

సేవలకు ఆటంకం

- సమ్మెలో పంచాయతీ జూనియర్ కార్యదర్శులు
- ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్
- జిల్లాలో 306 మంది జూనియర్, 72 మంది ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు
- ఆందోళనతో పౌరసేవలకు విఘాతం

షాబాద్: డిమాండ్ల సాధన కోసం పంచాయతీ జూనియర్ కార్యదర్శులు శుక్రవారం నుంచి సమ్మెబాట పట్టారు. నాలుగేళ్ల ప్రొబేషన్ కాలం పూర్తయిన తమను వెంటనే క్రమబద్ధీకరిస్తూ జీఓ 26 అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 558 పంచాయతీలకుగాను 306 మంది పంచాయతీ కార్యదర్శులు, 72 ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. గ్రామ పాలనలో కీలకమైన పంచాయతీ కార్యదర్శులు విధులకు గైర్హాజరు కావడంతో సేవలకు ఆటంకం ఏర్పడింది.

డిమాండ్లు ఇవీ...

- పంచాయతీ జూనియర్ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ జీఓ విడుదల చేయాలి.
- నాలుగేళ్లను సర్వీస్ కాలంలో గుర్తించాలి.
- ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేయడంతో పాటు పనిచేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌గా పరిగణిస్తూ వారిని కూడా క్రమబద్ధీకరించాలి.
- రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల కేడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలి.
- జీఓ 317 ప్రకారం నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలి.
- పరస్పర బదిలీలు, స్పౌజ్ బదిలీలకు అవకాశం కల్పించాలి.

సెట్విన్ సమ్మర్ క్రాష్ కోర్సుల్లో ప్రవేశం

సాక్షి, సిటీబ్యూరో: సెట్విన్ సంస్థ ఆధ్వర్యంలో యువతకు 24 సెంటర్లలో 11 వేల మంది విద్యార్థులకు 30 కోర్సుల్లో శిక్షణ ఇచ్చామని, ఇందులో దాదాపు 80 శాతం విద్యార్థులకు ప్లేస్‌మెంట్ కల్పించామని ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్‌రావు చెప్పారు. వేసవిలో ప్రత్యేక కోర్సుల్లో శిక్షణకు సంబంధించిన వివరాలను ఆయన తెలిపారు. సెట్విన్ ద్వారా ట్రెయినింగ్, ట్రాన్స్‌పోర్టు, ట్రేడింగ్ మూడు రకాల కార్యాక్రయాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వయసు, విద్యా అర్హతకు ఎలాంటి నిబంధనలు లేకుండా అన్ని వయసుల వారు, ఎంతైన విద్యా అర్హత ఉన్న వారు సమ్మర్ క్రాష్ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చన్నారు. నగరంలోని 24 సెట్విన్ సెంటర్లలో క్రాస్ కోర్సుల శిక్షణ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అందించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరకు.. సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పూర్తి అయిన అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేస్తామన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు నగరంలోని వివిధ సెట్విన్ సెంటర్ల నిర్వాహకులకు సంప్రదించాలని ఆయన సూచించారు.

కార్మికశక్తికి జై

నేడు మేడే

- వేడుకలకు సిద్ధమైన కార్మిక సంఘాలు
- జిల్లాలో అసంఘటితరంగ కార్మికులు పది లక్షలకుపైనే..
- కనీస వేతనాలు, మౌలిక నదుపాయాలు కల్పించాలని డిమాండ్

సాక్షి, రంగారెడ్డిజిల్లా: 'ప్రపంచ కార్మికులారా ఏకంకండి' అన్న నినాదంతో సోమవారం 137వ మేడే వేడుకలను జరుపుకొనేందుకు జిల్లాలోని కార్మిక సంఘాలు సన్నద్ధమయ్యాయి. జిల్లాలోని కాటేదాన్, కొత్తూరు, షాద్‌నగర్, మంఖాల్, మహేశ్వరం, ఫ్యాబ్‌సిటీ, చందన్‌వెల్లి, నాదర్‌గుల్, ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, మామిడిపల్లి, హయత్‌నగర్ పారిశ్రామికవాడల్లో 3,988 పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో 5,52,249 మంది కార్మికులు పని చేస్తున్నారు. మరో ఐదు లక్షల మంది భవన నిర్మాణం, ఇతర రంగాల్లో పని చేస్తున్నారు. కార్మిక శక్తిని చాటేలా వీరంతా మేడేకు రెడీ అయ్యారు.



ఇంకా వెట్టి చాకిరే..

తరాలు మారుతున్నా మెజార్టీ కార్మికులు కనీస హక్కులకు నోచుకోలేకపోతున్నారు. కంపెనీల పక్కనే ఖాళీ స్థలాల్లో తాత్కాలిక రేకుల షెడ్లుల్లో మగ్గుతున్నారు. సమాన పనికి సమాన వేతనం అందడం లేదు. కార్మికులు నివసించే ప్రాంతాల్లో కనీస మౌలిక సదుపాయాలు సమకూర్చకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సవాళ్లను సంఘటితంగా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నారు.

విముక్తి కలగాలి

కాటేదాన్, గగన్‌పహాడ్, బాబుల్‌రెడ్డినగర్ పారిశ్రామికవాడల్లో సుమారు 25 వేల మంది పని చేస్తున్నారు. కనీస ఉద్యోగ భద్రత లేదు. స్థానికులకు ప్రాధాన్యత దక్కడం లేదు. బిహార్, యూపీ, ఛత్తీస్‌గఢ్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఒక్కో గదిలో పదిమందిని ఉంచి వెట్టి చాకిరీ చేయిస్తున్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి నష్టపరిహారం ఇవ్వడం లేదు. వీటి నుంచి విముక్తి కలగాలి.

– జైపాల్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

సమస్యలు పరిష్కరించాలి

కుటీర పరిశ్రమలతో పాటు 40-50 మందితో పని చేసే చిన్న తరహా పరిశ్రమలు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి అప్పు లు చేయాల్సి వస్తోంది. కాటేదాన్, శంషాబాద్, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఎల్బీనగర్ ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో సరిపడా మందులు లేవు. సమస్యలు పరిష్కరించాలి.


– ఆనంద్, కార్మికుడు, కాటేదాన్

కనీస వేతనాలు ఇవ్వాలి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేషంట్‌కేర్, శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల్లో పదివేల మందికిపైగా పని చేస్తున్నారు. జీఓ నంబర్ 21 ప్రకారం నెలకు రూ.19 వేలు వేతనం చెల్లించాల్సి ఉన్నా.. రూ.11 వేలకు మించి ఇవ్వడం లేదు. జీహెచ్‌ఎంసీ సహా ఇతర మున్సిపాలిటీల్లోనూ తక్కువ జీతాలే ఇస్తున్నారు. పండుగ రోజుల్లోనూ పని చేయాల్సి వస్తోంది. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి.

– ఎం.నరసింహ, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, మెడికల్ విభాగం

ఐక్యంగా పోరాడాలి



అంతర్రాష్ట్ర కార్మికులకు అదనంగా 50 శాతం జీతం ఇవ్వాల్సి ఉన్నా ఏ పరిశ్రమ కూడా ఇవ్వడం లేదు. అంతర్రాష్ట్ర కార్మిక చట్టాలను అమలు చేయడం లేదు. యాజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తున్నారు. ఐక్యంగా పోరాడాలి.

– పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు

కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై ఉద్యమించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తున్నాయి. కార్మికులకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. కార్మిక చట్టాల రద్దుతో కార్మిక వర్గం కట్టు బానిస కానుంది. కార్మిక చట్టాలను నరేంద్ర మోదీ రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్‌లను తేవడం ద్వారా పని గంటలు పెరగడంతోపాటు వేతనాలు తగ్గి, చట్టబద్ధ హక్కులు కోల్పోతారు. కార్మికులకు వ్యతిరేకంగా పని చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మేడే సాక్షిగా ఉద్యమించాలి.

– అలువాల రవి కుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నూతన సచివాలయ ప్రారంభోత్సవం ఆదివారం అట్టహాసంగా కొనసాగింది. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో సందడి వాతావరణం నెలకొంది. మంత్రుల చాంబర్లలో కోలాహలం కనిపించింది. నూతన సచివాలయంలో విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి తన చాంబర్‌లో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. కలెక్టర్ హరీశ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పరేషాన్ ప్రయాణం

రైళ్లలో ఏసీ అరకొర

- తాగునీటికి కటకట
- టాయిలెట్లు అధ్వానం
- వేసవి సెలవులతో పెరిగిన రద్దీ



సాక్షి, సిటీబ్యూరో: రైలు ప్రయాణం బెంబేలెత్తిస్తోంది. ఒకవైపు వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రయాణికులు పలు రైళ్లలో అరకొర సదుపాయాల కారణంగా మరింత ఉక్కిరిబిక్కిరవుతున్నారు. సరైన విధంగా ఏసీ సదుపాయం ఉండడం లేదని, నల్లాల్లో నీరు ఉండటంలేదని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు పలు రైళ్లలో బయో టాయిలెట్లు సైతం ఏ మాత్రం శుభ్రంగా ఉండడం లేదని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. వేసవి దృష్ట్యా కొద్ది రోజులుగా ప్రయాణికుల రద్దీ పెరిగింది. ఈ మేరకు పలు మార్గాల్లో రెగ్యులర్ రైళ్లతో పాటు, ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతున్నారు. కానీ ప్రయాణికుల అవసరాల మేరకు సదుపాయాలను ఏర్పాటు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు.

నో ఏసీ.. నో వాటర్..

- వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రయాణికులు స్లీపర్ బోగీల కంటే ఏసీ బోగీల్లో ఎక్కువగా ప్రయాణం చేస్తున్నారు.దీంతో కొద్ది రోజులుగా థర్డ్ ఏసీ, సెకెండ్ ఏసీ బోగీలకు డిమాండ్ పెరిగింది. సరైన మరమ్మతులు లేకపోవడంతో ఏసీ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం విశాఖ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన కాచిగూడ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని పలు బోగీల్లో ఏసీ రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందికి గురయ్యారు. ఆన్‌బోర్డు సర్వీసు సిబ్బందికి ఫిర్యాదు చేసిన తర్వాత కొద్ది సేపటికి ఏసీ సరఫరా చేశారు. కానీ రైలు బయలుదేరడానికి ముందే అన్ని బోగీలు క్షుణ్ణంగా తనిఖీ చేసి ఉంటే ఇలాంటి ఇబ్బంది వచ్చి ఉండేది కాదని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు.
- 'సకాలంలో స్పందించడం వల్ల ఇబ్బంది తొలగిపోయింది. కానీ సిబ్బంది అందుబాటులో లేని సమయంలో గంటల తరబడి ఏసీ లేక ఇబ్బంది పడాల్సి వచ్చేది' అని నగరానికి చెందిన రమేష్ అనే ప్రయాణికుడు అన్నారు. ఒక్క కాచిగూడ సూపర్‌ఫాస్ట్ మాత్రమే కాకుండా చాలా రైళ్లలో ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. కాచిగూడ నుంచి విశాఖకు బయలుదేరిన మరో ట్రైన్‌లో కొద్ది రోజుల క్రితం అర్ధరాత్రి పూట నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. 'ముఖం కడుక్కొనేందుకు కూడా నీళ్లు లేకపోవడంతో ఉదయం 9 .30 గంటలకు రైలు దిగి వెళ్లే వరకు అలాగే ఉండిపోవలసి వచ్చింది' అని హిమాయత్‌నగర్‌కు చెందిన కృష్ణారావు అనే ప్రయాణికుడు తెలిపారు.

భారీగా వెయిటింగ్ లిస్టు..

మరోవైపు వేసవి సెలవుల దృష్ట్యా రైళ్లలో రద్దీ భారీగా పెరిగింది. అన్ని ప్రధాన రైళ్లలో వెయిటింగ్ లిస్టు 150 నుంచి 200 లకు పైగా కనిపిస్తోంది. జూన్ నెలాఖరు వరకు ఇదే పరిస్థితి ఉండడం గమనార్హం.జంటనగరాల నుంచి రాకపోకలు సాగించే సుమారు 85 రెగ్యులర్ రైళ్లతో పాటు మరో 30 కి పైగా ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రయాణికుల డిమాండ్‌ను భర్తీ చేయలేకపోవడం గమనార్హం.

నీళ్లు రావడం లేదు



ఆకస్మికంగా నీళ్లు ఆగిపోతున్నాయి. అర్ధరాత్రి పూట, తెల్లవారు జామున నీళ్ల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. అర్ధరాత్రి ఎవరికి ఫిర్యాదు చేయాలో కూడా తెలియడం లేదు. టాయిలెట్లు దారుణంగా ఉంటున్నాయి.

– నర్సింహారావు, రామంతాపూర్

పడిగాపులే



ఇటీవల సాయంత్రం 6.30 గంటలకు బయలుదేరిన కాచిగూడ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 7 గంటలకు విశాఖకు చేరుకోవాల్సి ఉండగా.. ఏకంగా మూడు గంటలు ఆలస్యంగా చేరుకొంది. సరైన సదుపాయాలు లేక గంటల తరబడి రైళ్లోనే పడిగాపులు కాయాల్సి వచ్చింది.

– ఆనంద్, హబ్సిగూడ

రైతు సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- గోదాం నిర్మాణానికి భూమిపూజ


పోచారంలో గోదాం నిర్మాణానికి శిలాఫలకం వేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళ్‌పల్లి పీఏసీఎస్ గోదాం నిర్మాణ పనులకు ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో భూమి పూజ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలుస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందజేస్తోందన్నారు. రైతుబంధు, రైతు బీమా పథకాలు తెచ్చి అన్నదాతలకు అండగా నిలుస్తోందన్నారు. అన్నదాతలను సమన్వయం చేయడానికి రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసి, రైతు వేదికలు నిర్మించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాంలు నిర్మించి ఆదుకుంటోందన్నారు. అలాగే సహకార సంఘాలను బలోపేతానికి కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కే సత్తయ్య, ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ ఎం ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎం మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో–ఆర్డినేటర్ అంజిరెడ్డి, సర్పంచ్‌లు అరుణ, అశోకవర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

విషం కలిపిన కుడితి తాగి పాడిగేదెల మృతి


మృతి చెందిన పాడిగేదె

యాచారం: మండలంలోని తక్కళ్లపల్లిలో గుర్తుతెలియని వ్యక్తులు కుడితిలో విషం కలపడంతో దాన్ని తాగిన పాడి గేదెలు మృతి చెందాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఏ తిరుమల్‌రెడ్డి కొద్ది నెలల కింద రూ. 4 లక్షల అప్పులు చేసి నాలుగు పాడి గేదెలను కొనుగోలు చేసి ఉపాధి పొందుతున్నాడు. రోజు మాదిరిగానే ఆదివారం ఉదయం గేదెలను వ్యవసాయ బావి వద్ద కుడితి తాగించడానికి వదిలాడు. కుడితి తాగిన గేదెలు గంటలోపు అక్కడే కుప్పకూలి మృతి చెందాయి. దీంతో బాధిత రైతు తిరుమల్‌రెడ్డి ఉపాధి కోల్పోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మల్లేష్‌గౌడ్


డీసీసీ అధ్యక్షుడు చల్లా నుంచి నియామక పత్రం అందుకుంటున్న మల్లేష్‌గౌడ్

మొయినాబాద్: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మొయినాబాద్ మండలం శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన ఆర్ మల్లేష్‌గౌడ్ నియమితులయ్యారు. ఆదివారం గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ విస్తరణ, బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



కొత్తూరు: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటన కొత్తూరు పరిధిలోని తిమ్మాపూర్ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో విస్స్ పరిశ్రమ వద్ద వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో వెళ్లినట్లు తెలిపారు. వడదెబ్బ లేదా గుండెపోటుతో వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి వయస్సు సుమారు 35 ఏళ్లు, ఒంటిపై సిమెంట్ రంగు టీ షర్టు, షార్ట్ ధరించి ఉన్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వలస కూలీ మృతి

ఇబ్రహీంపట్నం రూరల్: మద్యం మత్తులో భవనం పైనుంచి పడి చికిత్స పొందుతున్న వలస కూలీ ఆదివారం మృతి చెందాడు. ఆదిబట్ల ఎస్‌ఐ సురేష్ కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రం, బాలంగీర్ జిల్లా, లాథోర్ మండలానికి చెందిన హరేకృష్ణ బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చారు. ఆదిబట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్‌లోని ఓ పరిశ్రమలో కూలీ పని చేస్తున్నాడు. ఈ నెల 23వ తేదీ తాను ఉంటున్న ఇంటి మూడో అంతస్తు నుంచి కింద పడ్డాడు. గాయాలు కావడంతో మన్నెగూడ సమీపంలో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఈ నెల 25న ఉస్మానియాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ హరేకృష్ణ మాజీ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో ఆదివారం నూతన సచివాలయ ప్రారంభ వేడుకల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. - ఆమనగల్లు



కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం


కందవాడలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

- సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

చేవెళ్ల: ప్రధాని మోదీ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి పీ జంగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. చేవెళ్ల మండలం కందవాడ గ్రామంలో ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు మోదీ హటావో దేశ్‌కి బచావో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ సంస్థల ఆగడాలు, ఆర్థిక దోపిడీలు అధికమయ్యాయని ఆరోపించారు. దేశ ప్రజల ఆస్తులను దోచుకుంటున్నారని తెలిపారు. కులతత్వాన్ని, మతతత్వాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దమ్ముంటే కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో ఈ మాట చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. తెలంగాణలో రిజర్వేషన్లు రద్దు చేస్తామని, కర్ణాటకలో ఇస్తామని చెప్పడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కే రామస్వామి, కో కన్వీనర్లు ప్రభులింగం, గోపాల్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వీ సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, నాయకులు అంజయ్య, సత్తిరెడ్డి, మక్బుల్, శ్రీనివాస్, పీ సుధీర్, మాధవి, మంజుల, విజయమ్మ, మీనాక్షి, అనురాధ, అన్నపూర్ణ, కందవాడ కార్యదర్శి బల్వంత్‌రెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, రాంచందర్, బీరప్ప, వినోద, యాదమ్మ, గోపాల్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతే శ్రీరామ రక్ష

వాతావరణంలో మార్పులు
- విద్యుత్ షాక్, పిడుగుపాటుకు మృత్యువాత పడుతున్న అన్నదాతలు
- ఇటీవల పెరిగిన ప్రమాదాలు

షాబాద్: వాతావరణంలో ఒక్కసారిగా చోటు చేసుకుంటున్న మార్పులతో ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నా యి. అంతేకాకుండా పొలాల్లో, ఇళ్ల పరిసరాల్లో పిడు గులు పడుతున్నాయి. ఇటు పిడుగులు, అటు విద్యు త్ షాక్ ప్రమాదాలతో రైతులు, పశువులు బలి అవుతున్నాయి. ఇటీవల ఇలాంటి ప్రమాదాలు పెరగడంతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఉరుములు, మెరుపులు

జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఇదే సమయంలో పిడుగులు పడుతున్నాయి. వ్యవసాయ పనుల్లో రైతులు, కూలీలు, గొర్రెల కాపరులు ఎక్కువగా పిడుగుపాటుకు గురి అవుతున్నారు. జిల్లాలో పిడుగు పాటుకు ఇద్దరు మృతి చెందారు. 5 పశువులు మృత్యువాత పడ్డాయి.

జాగ్రత్తలు పాటించాలి
- ఈదురు గాలులు వచ్చే సమయంలో వ్యవసాయ పనులు త్వరగా ముగించుకోవాలి.
- వర్షం పడే సమయంలో బహిరంగా ప్రదేశాల్లో, చెట్ల కింద ఉండవద్దు.
- పశువులను కొట్టంలో కట్టేయాలి.
- పంట పొలాలకు వెళ్లేటప్పుడు విద్యుత్ కంచెలు లేకుండా చూసుకోవాలి.
- ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో ఉండరాదు.
- విద్యుత్ స్తంభాలను తాకరాదు.
- ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోవద్దు.

అప్పు తీర్చనన్నందుకు హతమార్చారు


చిన్నయాదయ్య మృతదేహం


నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

- అదృశ్యమైన వ్యక్తి విగతజీవిగా..
- ఫోన్ నంబర్ ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్‌ఐ వెంకటేశు యాదవ్

తలకొండపల్లి: అదృశ్యమైన వ్యక్తి శవమయ్యాడు. ఫోన్ ఆధారంగా పోలీసులు కేసును ఛేదించారు. సీఐ ఉపేందర్, ఎస్‌ఐ వెంకటేశుయాదవ్ ఆధ్వర్యంలో సిబ్బంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదివారం ఎస్‌ఐ కేసు వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం, డోకూరు గ్రామానికి చెందిన చిన్న యాదయ్య, రామాంజమ్మ దంపతులు. ఉపాధి కోసం వీరు పిల్లలతో కలిసి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి వచ్చారు. పిల్లలు అరుణాచల డెవెలపర్స్‌లో కూలి పనులు చేసున్నారు. మార్చి 18వ తేదీ ఉదయం 6.30 గంటల ప్రాంతంలో చిన్న యాదయ్య సరుకులు తెచ్చేందుకు దుకాణానికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళనకు గురైన భార్య రామాంజమ్మ కిరాణా దుకాణంలో విచారించింది. అయినా భర్త ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడి సెల్ ఫోన్ ఆధారంగా సీఐ ఉపేందర్, ఎస్‌ఐ వెంకటేశుయాదవ్‌లు సాక్షులను విచారించారు. యాదయ్యకు షాద్‌నగర్‌లో సివిల్ ఇంజినీర్‌గా పని చేస్తున్న భూకలి కుమార్‌తో పరిచయం ఉంది. అవసరాల నిమిత్తం అతని వద్ద యాదయ్య రూ. 40 వేలు తీసుకున్నాడు. అప్పు ఎప్పుడు తీరుస్తావని కుమార్ అడగ్గా తాగిన మైకంలో యాదయ్య ఇష్టం వచ్చినట్లు తిట్టాడు. మార్చి 14న మరో సారి కుమార్ డబ్బు అడిగాడు. దీంతో యాదయ్య డబ్బు ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని తిట్టాడు. దీన్ని మనస్సులో పెట్టుకున్న కుమార్.. యాదయ్యను అంతం చేయాలని భావించాడు. మార్చి 18వ తేదీ సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కుమార్ తన బావ కారులో స్నేహితులు రాజు(బాలనగర్ మండలం, ఎక్వపల్లి), అనిల్(షాద్‌నగర్), సత్యం(హజిపల్లి)తో కలిసి వెల్జాల్‌కు వచ్చారు. కూలి పని చేస్తున్న యాదయ్యను కారులో ఎక్కించుకున్నారు. వెల్జాల్ శివారు ప్రాంతంలోని చెట్ల పొదల్లోకి వెళ్లి మద్యం తాగారు. అనంతరం కుమార్ రూ. 40 వేల గురించి అడిగాడు. యాదయ్య తిట్టడం మొదలు పెట్టడంతో కుమార్ అతని స్నేహితులు కట్టెలతో కొట్టి యాదయ్యను హతమార్చారు. నిందితులు మృతదేహాన్ని కారులో షాద్‌నగర్ సమీపంలోని అయ్యవారుపల్లికి తెచ్చారు. అక్కడ పాడుబడిన బావిలో యాదయ్య శవాన్ని పడేసి వెళ్లిపోయారు. పోలీసులు మృతదేహాన్ని గుర్తించి బంధువులకు అప్పగించారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

అవినీతి ఎమ్మెల్యేల చిట్టా బహిర్గతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నరసింహ


ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

షాద్‌నగర్ రూరల్: దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే బహిర్గతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పీ నరసింహ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం షాద్‌నగర్ ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాదిగ మాట్లాడుతూ.. దళితబంధు పథకం లబ్ధిదారుల ఎంపికలో అవినీతి పాల్పడినట్టు తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ చిట్టాను బహిర్గతం చేసి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలను సుమోటోగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, శ్రవణ్‌కుమార్, ఎం శ్రీనివాస్, పాండు, రాములు, వినోద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువయ్యేందుకే..

ఎన్కేపల్లి వద్ద క్యాంపు కార్యాలయం
- ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి


ఎన్కేపల్లిలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పూజలు చేస్తున్న రంజిత్‌రెడ్డి దంపతులు

మొయినాబాద్ రూరల్: ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకోవడం తోపాటు వారికి మరింత చేరువకావడానికే మొయినాబాద్‌లో ఎంపీ క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీ రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన సతీమణి సీతారెడ్డితో కలిసి నూతన కార్యాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, నాయకులకు అందుబాటులో ఉండాలనే మండలంలోని ఎన్కేపల్లి వద్ద నూతన ఎంపీ క్యాంపు కార్యాలయం నిర్మించినట్లు తెలిపారు. త్వరలో ఇది అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.

రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు



మాట్లాడుతున్న సాంబశివరావు

అబ్దుల్లాపూర్‌మెట్: రిజర్వేషన్లను రద్దుచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రచేస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు ఆరోపించారు. సీపీఐ పార్టీ జాతీయ సమితి పిలుపుమేరకు అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇంటింటికి సీపీఐలో భాగంగా మండల కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం విగ్రహానికి నివాళులర్పించారు. 'బీజేపీకు హటావో దేశ్‌కో బచావో' అని పిలుపునిచ్చారు. ఎన్డీఏ సర్కార్.. పబ్లిక్ సెక్టార్‌లు, ప్రభుత్వ రంగ సంస్థలని బడాబాబులకు అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, జిల్లా ప్రజా నాట్యమండలి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ చారి, యాదగిరి, చిర్ర శేఖర్, నర్సింహ, అరుణ, వట్టి నవనీత, నర్సింహ, దాసరి నారాయణ, పుల్లయ్య పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

FREE HR TRAINING
- PRAISE THE LORD: పేద అమ్మాయిలకు HYD కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతితో HR+మీడియా+ డిజి॥ మా॥+అకౌంట్స్+కం॥120 డేస్ ట్రైనింగ్, తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం, డిగ్రీ, స్మార్ట్ ఫోన్ మస్ట్.9032944447 [HA-5738]

MUSIC & DANCE
- Shalom International School of Music. 45 Days Summer Classes Learn Songs & Notations KeyBoard, Guitar, Piano, Drums, Violan, Octapads & Vocals at S R Nagar & Kukatpally. Plz Contact : 9440879114, 7799729797 [HA-93061]

Real Estate
- HMDA అప్రూవ్డ్ ఆదిబట్ల, TCS, కొంగరకలాన్, ఫాక్స్‌కాన్ దగ్గరలో న్యూకలెక్టరేట్ రోడ్ న్యూవెంచర్‌లో ప్లాట్లు అమ్మబడును. ఫోన్ : 8309376230 [H-796897]

BUILDING & CONSTRUCTION
- కేవలం 1600/–లకే Per Sft. నాణ్యమైన మెటీరియల్‌తో, 100% వాస్తు, క్వాలిటీ ఇంజనీర్లచే మీకు నచ్చిన రీతిలో ఇండ్లు బిల్డింగ్‌లు కట్టి ఇవ్వబడును. ఫోన్ : 9494707023 [HA-93169]

COMMERCIAL
- Financial District, Fully Furnished Office Space 25K Sft Each, 2 Floors Rented to Software Company. A Grade Building, Agents Welcome. Ph: 9966557533. [H-797579]

FLAT FOR SALE
- Hubsiguda Street No-8, Hema Mansion 1240 SFT, North Face SBI Bank Building 2BHK Flat For Sale Call : 6300138100 [H-797461]
- East Hyderabad, Near Infosys. Premium 3BHK Flats, Gated Community Club House, Modern Amenities Just Rs. 4449/- Per sft Call : 9502759933. [H-797578]

PLOT FOR SALE
- బెంగుళూరు హైవే కొత్తూరు నందు HMDA ప్లాట్లు, బాలానగర్ నందు DTCP బ్యూటిఫుల్ ఫామ్ ప్లాట్లు బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 9963632267 [G-3074]
- షాద్‌నగర్@రాజాపూర్ దగ్గర, 0% ఇంట్రెస్ట్‌తో 30 నెలల EMI తో అన్ని డెవలప్‌మెంట్స్ 147 గజాలMUDA=(HMDA)లేఔట్‌లో ఓపెన్ Plots కలవు.ఫ్రీ సైట్ విజిట్. ఫోన్: 9849695027. [HA-89]

- VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 77939 47790 [B-21]

Services

BUSINESS SERVICE
- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-797519]
- బాలాజీ గోల్డ్. మీ బంగారం బ్యాంకులో గాని ఏ ఇతర సంస్థలో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును.(స్పాట్ క్యాష్) తాకట్టు షిఫ్టింగ్ చేయబడును. 9032040019 [T-44]

HOME NEEDS

PEST CONTROL
- చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227 [HA-10741]
- Reddorkyns Pest Control: ఫోన్: 99899 56152, కాక్రోచ్ జెల్ రూ. 599/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట,నల్లులు,బల్లులు,చీమలు, ఎలుకలు, తేనెటీగలు, దోమలు, Covid Sanitization. [HA-93007]

PERSONAL CARE

LOST
- We Lost sale deed document no 383 (only 9th page)reg in 2002 while doing registration process on 29/4/2023 at kukatpalli register office.document under Depankar Basu S/o Debabatra Basu and Madhumita Basu W/o Depankar Basu. Flat no 202 Himalaya1molugu Jaya bharthi Gardens Moosapet Y Junction, Hyd. if any one found Call 9948074455 [HA-797624]

TOURS & TRAVELS
- అమర్‌నాథ్ టూర్ 9 జూలై 21 యాత్రలు 32,000 భోజనం+వసతి & చార్‌ధామ్ టూర్ 9మే 30,000 కొన్ని సీట్లు మాత్రమే ఉన్నాయి. ఫోన్ : 8309068853 [H-793680]

Wanted
- హోటల్, రెస్టారెంట్‌లో పనిచేయుటకు గర్ల్స్/బాయ్స్ వెయిటర్స్, టిఫిన్ మాస్టర్స్, మీల్స్ మాస్టర్స్, స్టాల్ బాయ్, రుబ్బింగ్ మాస్టర్ కావలెను. హైదరాబాద్, సిద్దిపేట్, విజయవాడ. సంప్ర : 9704731479 [H-781610]
- పర్సనల్ కారు డ్రైవర్: బషీర్ బాగ్, ఆదర్శ్ నగర్, సనత్ నగర్, హఫీజ్ పేట్ ఏరియాలో, 20వేల జీతం, ఫోన్ : 9030266644, 9030266688 [HA-5484]
- హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 16K–18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258899 [H-793421]
- పర్మినెంట్ జాబ్స్, ప్రముఖ సంస్థ నందు డేటా ఎంట్రీ ఆపరేటర్స్, సూపర్‌వైజర్, క్లర్క్, ఆఫీస్ బాయ్స్ కావలెను. Qul: 5 to డిగ్రీ, జీతం: 15000 to 35000 ఫోన్ : 9440828190 [HA-6147]
- HYDలో అర్జెంటుగా సెక్యూరిటీగార్డ్స్, RTC, కార్గో బస్‌లకు బాయ్స్,అటెండర్స్ కావలెను. (కన్సల్టెన్సీ కాదు) మంచి జీతం, వసతి కలదు. సంప్ర: 040-66366664, 9392663777, 9246663777. [HA-1332]
- ప్రముఖ కంపెనీ ప్రచార పత్రాలు పంపుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. ఫోన్: 8341371684 [G-785892]
- Sri Ganesha హోంకేర్ సర్వీస్ పెద్ద వారికి సేవ చేయుటకు బేబీకేర్, హెల్పర్స్, కేర్‌టేకర్, ఆయాలు, అటెండర్, MF కావలెను. జీ: 18000/–40000/– రూం+మీల్స్ ఫ్రీ. ఫోన్ : 8501869108 [HA-29412]
- సికింద్రాబాద్ లోని దమ్మాయిగూడ జవహర్‌నగర్ ఆర్టీసీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం:8 గంటలకు నెలకు 12000 మరియు 4 సెలవులు కలవు. ఫోన్ : 9246355129. [H-792873]
- టెలికాలర్స్,రిసెప్షనిస్ట్, టైపింగ్, డాటాఎంట్రీ, రిపోర్టర్లు, వీడియో ఎడిటింగ్, సూ.వైజర్స్, కలెక్షన్ మార్కెటింగ్ స్టాఫ్ హెల్పర్లు. జీ.10–20K + ఫ్రీ హాస్టల్ @ 9505261777 [H-797623]
- Wanted Marketing Executives Freshers / Experience Qly : Inter For Hyderabad Good Salary Contact : 9000263553 [H-797460]
- DRIVERS REQUIRED TO Drive Innova AT Airport Salary cum ownership - Contact : 9885566060 [HA-4578]
- Wanted Salesmen for Textiles Wholesale Shop. Helpers, Auto Driver for delivery, Marketing Manager. Call: 8801805758 [HA-10742]
- Wanted CNC Milling & Edm Operators QC Engineers 1 to 5 years Experience, TS Tooling Jeedimetla Ph: 9704967716/ 94401049564 Email: tstooling19@gmail.com [H-781360]

FACULTY TEACHERS
- Teachers For PPI, PPII. IV-VII: Eng, Maths, Social, Hindi. VIII-X: Telugu, Hindi, Eng& Computer,Pet, Clerk Vasara vidyalaya, Sainagar, Allwyn Colony, Kukatpally. 9866303317. Call: 9am to 1pm. [HA-29430]
- Wanted Teachers. Wanted Well Qualified and Experienced Vice Principals, Coordinators, High School, Primary, Preprimary Teachers with Good Communication Skills for SSC& CBSE Syllabus at St Mary's Vidya niketan High School, Pregnapur, Gajwel (M) ,Siddipet (Dist), TS. Mail your Resume to stmarysvidyaniketanhighschool@gmail.com Attend demo&interview with your Original Certificates on Wednesday 3rd and Thurs day 4th May 2023 in School Premises. [HA-10754]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-
గమనిక : జీతపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

జోన్ సెంటర్స్

వివరాలకు: 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453